ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

అదివారం 5-7-1964

స్కెచ్

గదుల గండపరగోళం

నేను పది మీద రెండుసంవత్సరాల విద్యాభ్యాసం పూర్తిచేసుకొని తర్వాత ఒక సంవత్సరం నిరుద్యోగ జీవితాన్ని విరాళగా గడిపి, ప్రభుత్వం నుండి వచ్చిన అపాయింటు మెంట్ ఆర్డరును చేత పట్టుకొని, (క్రిందితరగతి గుమాస్తాగిరి) ఉద్యోగం వెలగబెడదామని, స్వస్థలం గుంటూరునుండి హైద్రాబాదుకు ప్రయాణమయ్యాను తపతా ఎక్స్‌ప్రెస్‌లో.

అప్పటివరకు హైదరాబాదు పట్టణం గూర్చి వినటమేగాని చూడలేదు కాస్మోపాలిటన్ కల్చరుకు, నవాబులవాటి భవనాలకు, తీర్చిదిద్దిన వీధులకు యిలా ఎన్నో జా మస్తిష్కంలో మెదిలాయి. వెనుకెంటనే రిజాలాళ్లుగుర్తుకొచ్చారు. రైలుస్టేషన్నుండి మలక్‌పేటకు మా మామగారుటున్నయ్యగారి యింటికి (మేనత్త కొడుకు భార్యకుఉన్న అర్థరూపాయకు మించి రిజావాలికి యివ్వవద్దని వచ్చేటప్పుడు మా అనకు అన్నయ్యచెప్పాడు ఈ మూడు చక్రాల రథసారథులతో జాగ్రత్తగా మసలమని కూడా హెచ్చరించాడు (ఇంటికి చేరేవరకు).

ఇంగరుపూతలు పూసుకొన్న భాగ్యనగరం (అప్పటికి నా మనస్సులో వున్న అభిప్రాయం) లోని జాంబల్లి స్టేషన్లో జండి ఆగింది. మనం పెట్టె, బెడ్డింగు తీసుకొని దిగాం, ఆటవాళ్ళని పర్సేచేస్తూ, కుక రూపు చూడగానే ఇట్టే పట్టేశారు కొత్త ముఖమని రిజావాళ్ళు పరిపాళ్ళ మీతిలో ఆంధ్ర ఉర్దూభాషలను కష్టమైక్యంచేస్తూ రెండు రూపాయలు యివ్వమన్నారు. పసేమిరా తక్కువకు రామని పట్టుబట్టారు. అతి ప్రయాసతో ముప్పావలాకు వాడుగ కుదుర్చుకొని మలక్ పేటకు రాగానే వాడు పేచీ పెట్టే, ఆలరికి భయపడి పావలా లంచమిచ్చి గమ్యస్థానం చేరాను.

మొదటి రోజు కొలువుకు పోవలసి వచ్చినపుడు అడ్డాలు గదుల అన్వేషణకు వెళ్ళవలసి వచ్చేసరికి సాయంత్రం ఐదు గంటలు దాటింది. "కోఠీ"లో దిగాగానే పరిచయస్థులు స్నేహితులు (బహ్మచారులే) కన్పించారు. ఉన్న విషయంచెప్పి, వారి గదులకు రమ్మని ఆహ్వానించారు బంధువులు యిట్లో వుండి బార్డిన్ బాధ పెట్టడం అత ప్రశస్తం కాదని ఒక స్నేహితుని గదికి మళ్ళా మార్చాను. అయితే నేను ఏకాంతాభిలాషిని కవిత ప్రకాశనుకునే అలవాటు గలవాణ్ణి పెద్దన్నగారు చెప్పినట్లు రమణీయ ప్రియ దూతిక తెచ్చి యిచ్చు కప్పురంపు విడెము లేకపోయినను. కనీసం అత్మశాంతిని భోజనం వోట ఖర్చులో దొరుక్కపోయినను, నిరుపహతి స్థితి మైనా కావాలి గదాయని "కాంతల్"లో చేరిన మరునాటి నుండి గదుల కోసరం వెదకడం మొదలెట్టాను

ఒక నెలరోజుల అనంతరం చిన్న సిఫార్సువల్ల 'జాంబాగు'లో రెండు గదులు తీసుకొని వుంటున్న ఒకాయన దయవల్ల, వాటల్లో నాకు ఒకగది అభించింది. ఆ గదిలో రెండు సాలుఖ్యానో లేదో, ఎక్కడలేని అసంతృప్తి కల్గడం ప్రారంభించింది మరి అసమర్థం. పండ్లు లారీలు ప్రజల కోలాహాలాలు నాకు చిరాకు కల్గించాయి మరల బయలదేరాను గదుల అన్వేషణకు

అదేం ఖర్మమో గాని బ్రహ్మచారు అంటే ప్రతి ఒక్కరూ పెడమొగం పెట్టి, "గది అద్దెకివ్వబడును", అనే తమ పనకటనే మోసంచేస్తూ వచ్చారు కొన్నిచోట "మిస్ మ్యు"లో కథానాయకుడుమారిరి నేను ఎంతో మంచివాణ్ణి అని, నాకాళ్ళ పనే యోగ్యతాపత్రాలు చూపిస్తానని అత్మభూషణ నిజమే నమ్కోండి) అరంభించేవాణ్ణి కాని ప్రయోజనం లేకపోయేది హైదరాబాదు హోలీవుడ్ అని పేరుమోసిన "ఇస్లామియా" బజారులో తెలిసినవారుంటే, వారు ఓ పెద్దయిలు వాడుగకు తీసుకొన్నారని తెలిసి వారిని బతిమాలి భంగపడి ఒక గది సంపాదించుకొన్నాను. దాంట్లో నేనున్నది మూడుమాసాలే. కాశీయడానికి కారణాలు చాలా వున్నాయి ముఖ్యంగా అది మనకు పరిపడలేదని చెప్పాలి.

అన్నింటిలో మంచి 'వెంటరు' కదాయని "అబిడ్స్"లో ఒక గదిని ఒక మిత్రుని ద్వారా తీసుకొన్నాను నెలరోజులు తిరిగాయో లేదో, ఆమిత్రుడు ఉపయోగే కారణాల్లాడు యింకో వ్యక్తిని తీసుకొని. వీడ విద్యార్థి అని ఒక్క వారంరోజుల గడిలో వుచుకోమని కోరాడు. మొగమాటం ప్రకారం.... ...ఒప్పుకొన్నాను. వారం తిరిగిపోయింది పనం కదిలిపోయింది. కైగా ఆవిద్యార్థికి స్నేహితుడు మరొకడు అతిథిగా తిష్టవేయడానికి వచ్చాడు. దాంతో ఆ గదికి సలాం కొట్టాను.

భాగ్యనగరం వచ్చినప్పటి నుండి వారానికొకరోజైనా గృహ భాగ్యానికే పణలో వినియోగించేవాణ్ణి. బడీచౌడిలో రాజకపూర్ కిల్లింగ్సువుంటే అక్కడ ఒక చిన్నగది తీసుకొన్నాను. అప్పటికే చాలా గదులు మార్చి వుండువలనవో ప్రతిసారి ఈ మధ్య పెరిగిన 'లోడీ'సంతా రిజాల కెక్కించడంలో విసుగుచెందడంవల్లనో కళ్ళు మూసుకొని వాలుగు మంపాలు గడిపాను అసలు భూమి అంటేనే ఓర్పుకు ప్రతిరూపమని వేదోక్తం. అక్కడ మాత్రం మరీన మురుగు కాలువల పరివృతమైన ఆ వాతావరణంలో వుండలేక పోయాను. దగ్గరలోనే కుర్రిగూడలో గదివుంటే మాట్లాడటానికి వెళ్ళాను.

"నాయనా! ఇక్కడ వాలుగైదు కుటుంబాలవారు వున్నారు. నీ గదికి ఎప్పుడైన అమ్మాయిలు వచ్చే అలవాటు వుందా?" అని ఆ యిటాయన గారి భార్య నన్ను ముదాయిని చేసి ప్రశ్నించింది. ఆత్మ భూషణతో ఆమెను ఒప్పించాను అక్కడ ఆగు కాలువలకు చలవలేకుండా కాలం గడిచి పోయింది అన్నట్ట నా స్థితిని చూసి, మొదట ఆమె వేసిన ప్రశ్నకు కొంచెం బాధ పడి, "అన్నయ్యా నీవు చెప్పిన మర్యదనర్తియిటికి అమ్మాయి లొస్తే అలవాటుంది. అందకని అప్రశ్న వేశాను. మరో విధంగా తలంచవద్దు!" అని అందికంపిత కంఠంతో, కోమల స్వరంతో

రోజులు మారిపోయాయి. కలియుగంలో పాపం పెరిగినట్లు వల్లల బాధ జాస్తయింది. పైగా ప్రపంచంలో వున్న నల్లులన్నీ నాగదిలోనే వున్నట్లు వాటి తోచింది. రాత్రుళ్ళు కూడా లైట్లువేసి జాగరం చేసి, నల్లుల్ని వాత మార్చే యుద్ధకాండలో పది హేను రోజులు గడిపాను. బాడిన మందులు వ్యర్థ ఐపోయాయి. సహారా ఎడారిలో ప్రయోగం కోసం అటంబాంబును వేసిన తర్వాత కూడా అక్కడ ఎలుకలు ఉపద్రవంగా వున్నట్లు, నల్లులు కూడా "యాంటీ" కలిసంపాదించుకొని విజృంభించాయి అప్పటినుండి పది హేను రోజుల పాటు ప్రయత్నంచేసి, బిరాణాట్టి పుస్తకాల వగైరా రాశులందలి నల్లుల్ని వసిగట్టుకొని ఒకరోజు సెలవు పెట్టి దులిపి గదిమార్చే పాను చప్పల్ బజారుకు

గదిమార్చివస్తుంటేల్లా కనీసవసతి ఒక ఫర్లాంగు దూరం వెళ్ళకుపోవడం జరుగుతూండేది. చప్పల్ బజారు గదికి ఆఫీసుకు మరీ దూరమై పోయింది. ఇక లాభము లేదనుకొని, చిట చివరి మార్పుగా నిశ్చయించుకొని. బజార్ ఘాట్‌లో ఒక గది తీసుకొన్నాను ఆ గది యజమాని మహారాష్ట్రం అతను. ప్రాంతీయ భాషాభిమానానికి అపరస్వరూపంగా ఆంగ్లం వచ్చినవాడుకాదు. ఆంధ్రం అసలు తెలియదు హైదరాబాదులో యిన్నాళ్ళు నుండీ వుండటంవల్ల పరిచయస్థులు ఎక్కువైనారు. అందువల్ల పెలవు రోజుల్లో నా గదినిండా స్నేహితులుండేవారు ఇంటియజమాని నా "పాప్యులారిటి"ని సహించలేక నామీద శీతకన్ను వేసి వుంటాడు. నేనులేని సమయాన నామిత్రుడొకాయనవస్తే, అతనిమీద ఈ సుదుత్తమీద చూపినట్లు, అతనితో దెబ్బలాడాడు నాతో చెప్పే పరిచేసుకొనేవాణ్ణే కాని పోట్లాడిన అనంతరం స్నేహితుని మర్యాదకోసమైనా గది మార్చాలివచ్చింది ప్రస్తుతం మిత్రులయింట్లో "ఇస్లామియా" బజారులో వుంటున్నాను భూమిగుండ్ర గావుందని చెప్పడానికి నిర్వర్యంగా తిర్గి నా "ఇస్లామియా" బజారురాకను తీసుకొనవచ్చు భూగోళశాస్త్రజ్ఞులు.

అబ్బా! ఈ విధంగా నేను గదుల కోసం పడ్డ వ్యధలన్నీ చెప్పలేని స్థితి కొంతమంది యింటి కామందులు నా ఉద్యోగం "జాకాలిక్ మైదా శాశ్వత మైందా"అని అడిగేవారు మరికొందరు బడ్డీకొట్టుగది చూపించి ముప్పై నలభై రూపాయలు అశించేవారు. చివరకు గదిలేనివాణ్ణయ్యాను. నేను నివసించిన గదుల విషయం చెప్పేసే యింత రాద్ధాంతమైంది చూసి. చెరిని గదుల విషయం వ్రాయాలంటే పేజీలు తరిగిపోతాయి వితికులైన మీరు చదవడం కష్టం సంపాదకుల వారు ప్రచురించడం అసంభవం. అందువల్ల మీరు పన్నిన్ పైన్ చూసి, చేరకుండా వున్న రెండుగదుల విషయం చెప్పి ముగిస్తాను.

ఒకగది 'లోగుటకుంటు'లో వుంది. అది కుతుబ్ షాహీల వాటిదై వుండవచ్చు అయితా ఫర్వాలేదనీ, గది పేను రూపాయలు అడ్వాన్సు యిచ్చాను. గది బాగుచేయించి సున్నం కొట్టించమని చెప్పి వాలుగురోజులలో చేరితానన్నాను రేపటాన్ని గడువుకు ఒకరోజుముందర. అటువైపు వెళ్ళూ వుండబోయే గదిని ఒక్కసారి చూద్దామనే కుతూహలంతో వెళ్ళి చూచి వెనక్కు తిరిగి వస్తున్నాను.

తిరుగుముఖంపట్టి వచ్చ గజాలు పడిచిన అనంతరం... చుట్టు ప్రక్కలవుండే కొంతమంది కుటుంబాలవారు మందమైన అచ్చ అడపిల్లలుతోడ రాగా తలుపులు తరచుకొని. కర్టెన్సు ప్రక్కను పెట్టి నన్ను పరికంతతో పిల్చారు నాకు అయోమయమైంది. కారణ మేమిటా అని కొని, వాముఖాన్ని నీడలో చూచుకొన్నాను. అయితా నాలో ప్రత్యేకత వున్నట్లుకన్పడలేదు. పిల్చినవాళ్ళు అదిరెయ్యాలకొంచెం అని వచ్చినవాళ్లు వచ్చినట్టు మూడు రోజులు తిరక్కక ముందే ఖపీమని చప్పారని, అగదిలో వుండటం క్షేమకారదని చెప్పారు. మానవతనం పేమకొని అలా అన్నారేగాని వాళ్ళ యిండ్లల్లో ఒక గదియిచ్చా ఖాళీ వుంది, వుండవనిచెప్పలేదు. నేనుండ

(మిగతా 4వ పేజీలో)

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

అవసరాలు అందరికీ పరిచయమవుతూ ఉండాలనే మాత్రం సామ్యవాద సిద్ధాంతానికి మూలమైనట్టే సామ్యవాద సమాజ స్థాపనకు ప్రణాళికలు అమలు రూపొందించుటలో పర్వప్రాంతాలమధ్య సమానంగా అభివృద్ధిపరచాలన్నది ప్రధానాంశంగా ఉంటుంది. భారతదేశంలో ఆర్థిక, సామాజికాభివృద్ధి కార్యక్రమాల ప్రాథమిక లక్ష్యం, పర్వ ప్రాంతాలను సమానంగా అభివృద్ధిపరచటమేనని. విధ వంచనర్వ పథకాలలో ఉద్ఘాటించడం జరిగింది.

అయితే, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కృషిలో, అరంభశూరత్వంలో, ఈ లక్ష్యసాధన విషయంలో అనేక అడ్డంకులు ఏర్పడుతూన్నాయి వనరులు తక్కువగా వుండటంతో, త్వరితగతాభివృద్ధిని సాధించటానికోసమే అది పిలైనచోట్లనే వాటిని వినియోగించటంజరుగుతున్నది. పశ్చిమ సౌకర్యాలుండి, రవాణా సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు మొదలైనవి పుష్కలంగా వున్న ప్రాంతాలకే వీటిని కేటాయిస్తున్నారు.

ఇన్ని యిబ్బందులెదురౌతున్నప్పటికీ ఒకదానికొకటి వివిధ పంచవర్ష ప్రణాళికలను అమలుపరచి ప్రజల ఆర్థిక, సాంఘిక జీవితంలో మంచి అభివృద్ధి సాధించగలిగింది. అయితే ఈ అభివృద్ధి కృషి కొనసాగిని ప్రాంతాలు యింకా లేకపోలేదు కాబట్టి, ఈ ప్రాంతాలను అభివృద్ధిపరచటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తలంచారు.

ఉన్న కొద్దిపాటి వనరుల సహాయంతోనే దేశంలో ప్రతి ప్రాంతాలలోమాగరిష్ఠ స్థాయిలో అభివృద్ధి సాధించబడేట్లుగా పథకాలను క్రమపద్ధతిన తయారు చేయడం అరంభించాలని, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతా యిటీవల సూచించారు.

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో వెనుకబడిన జిల్లాలు నాలుగింటిలో "రకంవారి పరిశీలనలు" జరిపిన ప్రణాళిక సంఘం కాలాకు వంయుక్త పరిశీలన సంఘం ఒక ప్రాంతంలో జరిగిన అభివృద్ధి నిర్ణయించటానికి కొన్ని సూచనాలు

(మిగతా 4వ పేజీలో)

అరనికన్నీరు

జి. : ఘువ ఎం. ఎల్. సి.

యావల్లోకము లొమ్ముగుద్దుకొని హాహాకారములు సేయు దుఃఖావేశమున రుద్ధకంఠమయి బ్రహ్మాండంబు స్తంభింప స్వర్గాపాదంబు కగిసే! కవివలో కారిత్యుడా ఆహ్వారుం డా విశ్రాంతిత కాంతిక్షర్తకు సమర్థ్య ప్యాగ కాకాంతియై.

అక్కట! రాజమాటుదెసకాంతిమయాత్ర కుపక్రమించి, మా చక్కని ఆహ్వారుం డడుగుసాచ. మహాత్ముని రక్తమెల్ల వేడెక్కి, సమాధిలో కుమిలి యేడ్చె నిగూఢముగా శ్మశానమే విక్కు మొగంబునైనె. నిక విశ్వములుమ్మలికించుటబ్రమే.

సరమవదించె ఆహ్వారువిశాకరుడన్న వదంబుప్రాయ వ తరములు సమ్మతింపక నిశానికలైనవి దుఃఖవహ్నిచే గరిగిన గుండెతో ఆలజగర్భునిరాణియు మూర్ఛవోయి య ప్పరమ పవిత్రమూర్తి చితిపైబడి, పల్కు విషాదకావ్యముల్.

హాయిగ నిద్రవోయె శరణావని విన్నటిదాక. నీవు క న్మాయ ప్రపంచమే మునిగిపోయిన యట్లయి, దేశమెల్ల హాహాయె ప్రశాంతిస్వర్గం మ మోము ముంచె నికేది దిక్కు హాయీ! యశఖండం కూన్యమయి పృష్టి సమస్తము ఉర్వరి చెడిన్

అనలజ్వాల విధాన నీదు మరణం బాపేక శికాధ్రి కాశ్రీకిన ఖండాంతరముల్ చలించినవి నీ కీర్తివహాంబు పోకవి కావేది మహాన భావ! భరతక్ష్మాచక్రమున్ మందిరాగ్యను గాంచి. యొసంగి పోయితివ ఛాయాచిత్ర సత్రావళుల్.

బురలన్ గొట్టుచున్న దిప్పుడును నిప్పుల్ ప్రక్కుచున్ వంగర వ్యసనవ్యగత వెయిబాలుకుల పర్వంబైన కైదీయ రాహుని 'నహూష్' యను పతాద్యయము బాగ్రహించి లంఘింప పాహమేదన్ చెలరాడె నిప్పుడెవరన్నా! మాతృసంతకుల్.

ఆయోధవాయత్తమైక్తి ఝుళిపించు పగవానిగుండెలో బాకుపోటు కులమతోన్మత్తవాజుల నృత్యమరిట్ట కక్కులకల్పెంబు గలుగు రౌతు ఆ బరి బు చిలికుమని బ్రిలిపైబడ్డ తమకని ధైర్యమందగ పగంబు బావూజి వారసత్వమునకు బంగారు నీగుపోసిన కాంతి వీరవిధుడు

చలుః ఖద్దరు దాల్చి భూతలవధూటి
పక్కమని నవ్వు నవ్వినవగిది దోచు
జహ్వాసుడు కన్నమూసిన తణమున దు
హైందవము రిక్కలిచై యంగలార్చి.

శిలపై చెక్కిన బొమ్మవె పొడమి భస్మీభూతమైచన్న నీ విలసన్నాళ్ళ కాయ ముక్ భరతదేశి రక్తగర్భంబు లో పల నిక్షిప మొనర్చ పోయితివె? జహ్వారాయా! నీ కూర్మిత ముల్లకువ సల్పదికొట్ల కీడ్క పరమాప్తు డెన్నడి భూస్థలిన్

(అలైన్ 1వ తేదీన లిటిస్లేటివ్ కౌన్సిల్‌లో చదివిన పద్యాలు)

చైనాలో ప్రజల సరికయాతనలు

(చిలీదేశపు ప్రఖ్యాత కవి పాబ్లో నెరూడా ఇటీవల ఆ దేశపు ముఖ్య పట్టణంలో ఇచ్చిన ఒక ఉపన్యాసం అక్కడ వున్న రైతాంగ ప్రజా రిపబ్లిక్ వర్తక ప్రతినిధికి ఆగ్రహం కలిగించింది. నెరూడాను ఆ ప్రతినిధి చాలా గట్టిగా విమర్శించాడు ఈ దిగువ లేఖలో నెరూడా తాను ఉపన్యాసంలో చెప్పినదేమిటి? రైతాంగ వర్తక ప్రతినిధికి ఆగ్రహం ఎందుకు కలిగింది? అనే విషయాలను వివరిస్తున్నాడు.)

ఇటీవల నేను పాంటియాగోలో యిచ్చిన ఉపన్యాసం చిలీలోని రైతాంగ ప్రజా రిపబ్లిక్ వర్తక ప్రతినిధికి ఆగ్రహం కలిగించింది

ఆయనకంతకోపం రావడానికి నేను చేసినదేమిటి?

మొదటి విషయం, పాతిక అణు ఆయుధ పరీక్షల నిషేధపు టొడంబడికను అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించినందుకు నేను ఆ కాంగ్రెస్‌ను అభినందించాను. రెండవది క్యూబా నుంచి అణు ఆయుధ స్థావరాలను ఉపసంహరించి వుండకూడదనే రైతాంగ ప్రజా రిపబ్లిక్ అభిప్రాయంతో నేను ఏకీభవించడం లేదని చెప్పాను. క్యూబా నుంచి అణు ఆయుధాలను ఉపసంహరించి వుండకపోతే ఏమయ్యేది? క్యూబా విప్లవం సాధించిన దానిలో ఏమీ మిగిలి వుండేదికాదు. శిథిలమైపోయిన పట్టణాలు కాలిపోయిన మానవ కళేబరాలు తప్ప ఏమీ వుండేవికావు. ఈ భూగోళం మీద చాలా చోట్ల అణు ఆయుధాలు పేలి ఎంతో మంది మరణించి వుండేవారు. ఎంతో ఆస్తి నాశనమై ఉండేది.

అణు యుద్ధం మనలను భయపెట్టేదిష్టి బొమ్మకాదు ఒక్కరోజులో దాదాపు మానవజాతి అంతా తుడిచి పెట్టబడుతుంది అలాంటి యుద్ధం ఎవరు కావాలంటారు? మతిలేని వారు పిచ్చివారు, దుర్మార్గులు మాత్రమే అది కావాలంటారు.

శాంతి ఉద్యమానికి విరామంఅంటూ లేదు మానవుడు తోటి మానవుడు చేసే దోపిడీకి వ్యతిరేకంగా సాగించే పోరాటంలో వెనుకంజ వేయడమనేది లేదు. శాంతియుత సహజీవనంఅంటే సోషలిస్టు ప్రపంచం యొక్క శక్తిని గుర్తించడమన్నమాట, శాంతియుత సహజీవనం శాంతికోసం ప్రపంచమంతటా కొనసాగే ప్రజా ఉద్యమం విరుగుడలను దాచి కున్న శక్తిని తెలియజేస్తోందన్న మాట బ్రహ్మాండమైన సోషలిస్టు శక్తులు ఇప్పుడు ఉనికిలో వున్నాయని, అవి సమాజాన్ని మార్చివేస్తూ విజయాలు సాధిస్తూ పురోగమిస్తున్నాయని అంగీకరించడమన్న మాట "

నేను ఇంకా ఇలా కూడా అన్నాను: "ఈ విషయాలను గురించి మన పాలకులను, మనస్సులను మధ్యకు చీల్చే యీవిధానాన్ని గురించి నీ మాట్లాడాలని నాకు లేదు కాని. ఇంకో గత్యంతరం లేదు రైతాంగాన్ని అనలంబిస్తున్న యీ కకివమైన అంతరంగిక విదేశాంగ విధానాలకు మూలకారణం వ్యక్తి ఆరాధనా తత్వమేనని నాకుఅనిపిస్తోంది. రైతాంగ సందర్శించే ప్రతివారికి స్టాలిన్ కాలంలో జరిగినవే తిరిగి జరుగుతున్నట్లు కనిపిస్తుంది. ప్రతివీధిలోను. ప్రతిఇంటిలోను పైన మావో సేటుంగ్ చిత్రపటాలు కనిపిస్తాయి. నిరంకుశాధికారం సహచరులు మావో సేటుంగ్‌ను ఒక దేవునిగా తయారుచేసి, ప్రజలకు కనబడకుండా వుంచారు అతని ఆజ్ఞానుసారమే వారు మార్క్సిజాన్నికి. ఆధునిక చరిత్రకు వ్యాఖ్యానాలు చెబుతారు ఆ పాయకుని చిత్రపటం ముందు రైతులు వంగి నమస్కరిస్తారు. ఇదేనా కమ్యూనిజం? కాకపోగా ఇది హాస్యాస్పదమూ అనంగీకారమూ, బూటకమూ అయిన మతారాధన."

చైనాలో యీ వ్యక్తి ఆరాధన తత్వం విషాదకరమైన ఫలితాలకు దారితీస్తోంది. అలాంటిది తిరిగి జరుగుతాయని మనం వూహించలేదు. నాకు తెలిసిన ఒక చైనా రచయిత్రి వంగతి చెబుతాను. ఆమె పేరు టింగ్ లింగ్, చైనాలోని నవలా కారులలో అత్యంత ప్రముఖురాలు. పశుత్వ బహుమతిని పొందింది. చైనా రచయితల సంఘం వాయకులలో ఒకతె. ఈ మధ్యనే అంతర్థానమై పోయింది మొదట ఆమెకు ఒక

(మిగతా 4వ పేజీలో)

పాబ్లో నెరుడా

మన విద్యావిధానంలో మార్పులు

భారతదేశం స్వతంత్రమైన తరాత ఆర్థిక రాజకీయ సంస్కరణలతో పాటు విద్యా విధానంలో కూడా అనేక సంస్కరణలు జరుగుతాయని ఆశించబడింది. అందుకే స్వరాజ్యోద్యమంలో విద్యకు సంబంధించిన స్వభాషోద్యమం కూడా ఒక ముఖ్య భాగంగా వుంటూ వచ్చింది ఆంగ్లేయ విద్యా విధానపు భావదాస్యానికి ప్రముఖ కారణ అనే విషయం గాంధీజీ అనేక సార్లు అంగీకరించారు. స్వరాజ్యం వచ్చిన వెంటనే విద్యా విధానంలో తీవ్రమైన మార్పులు రావాలని గాంధీజీ కలలు గన్నారు. ఆంగ్ల విద్యా విధానం యొక్క లక్షణాలు అవి యెలా అవరణలో కి వల్సాయో తెలుసుకుంటే, భారతజాతిపై దాని దుష్ప పరిణామాలేలాంటివో మనకు తెలుస్తాయి

ఆంగ్ల విద్యావిధానానికి మూలపురుషుడు మెకాలే. 1884 సంవత్సరంలో గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో ఇతడు నా యభిప్రాయపడ్డాడు మెకాలే తాను ప్రవేశపెట్టిన ఆంగ్లవిద్యావిధానం యొక్క లక్ష్యాన్ని వివరిస్తూ ఇలా వ్రాశాడు: "మనకు మనం పరిపాలించే కోట్లాది ప్రజలకు మధ్య దుభాషీలుగా పనిచేసే వర్గాన్ని, రక్తంలోను రంగులోను భారతీయులుగా వుంటూ అభిరుచిలో భావనలో, భాషలో బుద్ధిలో ఇంగ్లీషువారుగా వుండే వర్గాన్ని నిర్మించడానికి మనం విశ్వప్రయత్నం చేయవలసివుంది "

మెకాలే నిర్వచనాన్నిబట్టి ఆంగ్లేయ విద్యా విధాన యొక్క ముఖ్య లక్ష్యం భారతీయులను రూపురేఖలలో భారతీయులుగానే వుంచుతూ, భావాత్మకంగా గొప్ప మార్పులు తెచ్చి ఆంగ్లేయులకు భావదాసులను చేయటం ఈ లక్ష్యాన్ని పాటించటంలో మెకాలే, అతని తర్వాత వచ్చిన ఆంగ్లేయ పరిపాలకులు ఆశించిన ఫలితాన్నే పొందారు.

భారతీయులు స్వాతంత్ర్యప్రియులు స్వేచ్ఛా కాముకులు. సంస్కృతి ధర్మములయందు వారికి విశ్వాసము మెండు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం పోరాడటం ప్రాణాలు వదలటం వారు ధర్మంగా భావిస్తారు ఈ ధార్మిక ప్రేరణ వారికి భారత చరిత్ర పాఠ్యాంశాల నుండే లభిస్తూ వుంటుంది రామాయణ, మహాభారత ఇతిహాసాలు మొదలుకొని గడిచిన పలు సంవత్సరాల భారతీయ చరిత్ర అంతా ధర్మాగాథలతోనే నిండి వుంది భారతీయ సాహిత్యం ధర్మగ్రంథాలు అన్నీ ధార్మిక పోరాటాల యొక్క వర్ణనలతోనే నిండివున్నాయి ఆ చరిత్ర సాహిత్యాలయొక్క అధ్యయనం ప్రతి భారతీయుని పాతివ్రత్య పోరాటంకోసమే పురికొల్పుతుంది. ధర్మరక్షణకొరకే పిలుపునిస్తుంది ఆ ప్రేరణకు విద్య వయస్సు కులం మతం మొదలైన వాటుచిత పరిధులతో సంబంధం లేదు. ధర్మంకోసం ప్రాణాలిచ్చిన స్త్రీ బాలవృద్ధులనేకుల చరిత్ర లే ఇందుకు నిదర్శనము. ఈ మొదటి సత్యాన్ని ఆంగ్లేయులు గుర్తించారు. భారతీయులకు వారి నిజమైన చరిత్ర పాఠాలు తెలియకుండా చేయాలని సంకల్పించారు అనేక స్వర్ణయుగాలతో సంస్కృత భాషనే వీరికి దూరంచేస్తే కూడిన అత్యంత వైభవోపేతమైన భారతీయ ఇతిహాసాన్ని కాలగర్భివేసి గత వేయి సంవత్సరాల నుంచి వున్న పరాభూత చరిత్రను బానిసత్వపుట్టాలను యెక్కువగా వర్ణించి కొత్త తరాలు వారాగా ఆ చరిత్రలే ఆనాటి నుండి నేటివరకు విద్యార్థులకు పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించబడివున్నాయి అని మాత్రమే చదివే విద్యార్థులు భారతీయ ఇతిహాసాలలోని మహోజ్జ్వల పట్టాలు ఎలా తెలుసుకోగలుగుతారు? ఆ దువలన పరాధీనంగానే మన జాతి గత చరిత్రపై మన్నన భావ విదేశీయ చరిత్రలపై ఆదర భావ మన విద్యార్థులలో పెరుగజొచ్చాయి ఈ విధంగా ఆంగ్లేయులు వేసిన మొదటి పలకే భారతీయులు సులభంగా పట్టులైనారు. ఆ విషవలయం యొక్క విచ్ఛేదన ఈ నాటికీ జరగక పోవడం భారతీయుల దురదృష్టము.

రెండవది, మహమ్మదీయులనేక సార్లు భారతదేశంపై దండెత్తారు. అనేక సార్లు రాజ్యాలాక్రమించారు. ఐనా భారతదేశంలో తమ పామాన్యం స్థిరపరచుకోలేకపోయారు. కారణం వారికి తెలియదు కేవలం ధర్మాన్ని కూడా అందరి యేముందో తెలియని అంధులవుతారు. ఈ స్థితిపు అలోచనా ఫలితమే మెకాలే ప్రవేశపెట్టిన ఆంగ్ల విద్యా విధానము. ఆ విధానమే నేటివరకు విజయవంతముగా నడుస్తూ వున్నది మెకాలే తన తండ్రికి యొక్క ఆఖరి మెకాలేకు వ్రాసిన లేఖలో ఇలా అన్నాడు: "ఇంగ్లీషు భాష నేర్చుకోవడం హిందువులెవరూ తమ మత ధర్మములు నంటిపెట్టుకొని వుండరు" ఈ విద్యా విధానం ద్వారా మెకాలేకు తన ఆశయం కలదో దీనివలన తెలుస్తుంది. ఆశించిన విధంగానే జరిగింది. పాశ్చాత్య పాలకులు భారతీయులకు ప్రేమ పంచింది అందువలన క్రమంగా ధర్మగ్రంథాలు చదివే అవకాశం, చదివి అర్థం చేసుకొనే యోగ్యతలు పోయాయి. దానివలన స్వధర్మం మీద అభిమానం పోయి పాశ్చాత్య జాతిపై జాత్యాభిమానం ప్రబలిపోయింది స్వదేశీయమైన దంతా చెడిపోయినది బూజు పట్టినది, విదేశీయమైనదంతా మంచిదనే భావన వ్యాపించింది దాని చెడు ప్రభావమే అనేక రంగాలలో ఈ నాటికీ కనపడుతున్నది. కాంగ్రెసు చేపట్టిన పోషణిష్టు విధానం. రాజకీయ బోంట్ల శ్యాపిటలిజం మొదలైనవన్నీ రాజకీయ రంగంలో ఈ విదేశీ వ్యామోహంవలన కలిగిన చెడు పరిణామాలనిపిస్తుంది సాంఘిక సాంస్కృతిక రంగాలలో అది విశృంఖల విహారమే చేస్తున్నది. క్రమంగా స్వజాతి, స్వధర్మం, సంస్కృతులను గురించి లోచించే చదువుమైనా లేకుండా కేవలం యువకుల మస్తిష్కాలు నిర్జీవమవుతున్నాయి ఆంగ్లేయ విద్యా విధానం యొక్క దుష్ట పరిణామాలలో కెల్లా ప్రముఖమైనది జాతిని నిర్వీర్యంగా, నిష్ప్రజ్ఞగా చేసిన ముఖ్య పరిణామమిది.

ఆంగ్ల విద్యావిధానాన్ని ప్రవేశపెట్టే మూడవ లక్ష్యం క్రైస్తవమత ప్రచారము. భారతదేశంలో క్రైస్తవ ప్రచారకులను తయారుచేయటంకోసం ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంగ్లీషు విద్యను ప్రచారంలోకి తెచ్చింది

ఆచారణంగానే భారతదేశంలోఅనేక మిషనరీ పాఠశాలలు పుట్టాయి. ప్రారంభంలో మద్రాసు కలకత్తా, బొంబాయిలలో క్రైస్తవ మత ప్రచారకులను తయారు చేయడానికి అనేక పాఠశాలలు తెరువబడాయి అనే క్రమంగా దేశమంతా వ్యాపించాయి. ఈ విధంగా క్రైస్తవమత ప్రచారం ఆంగ్ల విద్యా వ్యాప్తియొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటైనప్పటికీ

ప్రభుత్వ ఆదరణ ఉద్యోగ వ్యాపారావకాశాలు, గౌరవ మర్యాదలు మొదలైనవి కూడా ఆంగ్లవిద్యా వ్యాప్తికి ప్రబల కారణాలుగా కనపడుతున్నాయి. 1884 సంవత్సరంలో తన స్వగ్రామం వదలిపెట్టి ఇన్‌స్టిట్యూట్‌లో చదవటానికి వెళ్ళిన శ్రీ లాల్ బిహారీడే అనే సుప్రసిద్ధ భారతీయుడు ఆంగ్లాన్ని గురించి పొగడుతూ ఈ విధంగా వ్రాశాడు. అది దేశ పరిపాలకుల భాషగానట్టి చక్కని జీవన శక్తి పొందటానికి, ఐహిక ప్రయోజనాలన్నింటికీ ఆంగ్ల భాషాజ్ఞానము అత్యంత అవసరము" నేటికీ ఈ అభిప్రాయమే విద్యాసంస్థల దరిలో ప్రబలముగా కనపడుతున్నది. నేటి విద్యావిధానంలో విద్యార్థుల విజ్ఞాన వికాసములకుగాక జీవన భృతికోసరకి యెక్కువ ఉపయోగపడుచున్నది. విజ్ఞానవికాసముల పేర్పు విద్యకంటెకూడా ఈ విద్యపై ఆకర్షణ మెండుగా వున్నది.

ఆంగ్ల విద్యా విధానాన్ని నిరసిస్తూ గాంధీజీ ఇలా వ్రాశారు: "దేశంలోని విద్యా విధానం తప్పకుండా ప్రాతిపదికలపై జరిగింది భారతీయ విద్యావిధానం ఎదకూ కొంగారిదని ఆంగ్ల పాలకులు చిత్తశుద్ధితో విశ్వసించారు. అది పాపంతో నిండివుంది ఎందువల్లనంటే భారతీయులైన మన రీతి రాన్ని, మనసును ఆత్మను వంచివేయడానికి అది ఉద్దేశింపబడింది

"నేనే విద్యావిధ

ఆదివారం గ్రహఫలం

5-7-1964 మొదలు 11-7-1964 వరకు

గ్రహస్థితి

మేషంలో గురువు, వృషభంలో కుజుడు వక్రీకృతుడు మిథునంలో రవి రాహువులు. కర్కాటకంలో బుధుడు ధనుస్సులో శేషుడు కుంభంలో వక్రీకరించి మేష వృషభ, మిథున కర్కాటకాలలో చంద్రుడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

మీ శక్తి సామర్థ్యాలకు రాణించే కాలం. ఏ పనిచేసినా కలసివస్తుంది. గౌరవ మర్యాదలకోసం ఎక్కువ డబ్బు వెచ్చించి తిరుగుతారు. మిత్రుల తగాయిదాలలో మధ్యవర్తిత్వం చేస్తారు. మీ మాటకు విలువ అందరూ ఒప్పుకుని మిమ్ములను సంతోషపరుస్తారు. విద్యార్థులకు అనుకూలించును. దూరపుచుట్టాలు మీ దర్శనంకోసం వస్తారు. అదాయం బాగుంటుంది. అందరిని వశంలోపరచడానికి, వాహనములు యంత్రములకొరకు, ఎక్కువగా డబ్బు ఖర్చుచేస్తారు. స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలు లాభించును. శుభకార్యాలు మీ మిత్రులు. ఆహ్వానం అందుతాయి. ఉద్యోగం, ప్రశాంతంగా సాగిపోతుంది. పరిశ్రమలు, ఉత్పత్తి వ్యాపారం అభివృద్ధి పరుస్తారు. 8, 9 లో తూర్పు దేశంనుంచి జాబులు వచ్చును. ప్రయాణంలో వినోదాసక్తి పెరుగుతుంది.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

సంఘ రాజకీయాలలో మీ ఉద్దేశాలకు, అభిరుచులకు తగిన అవకాశాలు లభించును. మీ ప్రయత్నాలకు అధికారులు ప్రోత్సాహాన్నిస్తారు. వాహన సుఖం పొందుతారు. గౌరవ పదవి లభించే సూచనలున్నవి. మీ ఎదుటపడిన వ్యక్తి మీకు వ్యతిరేకించలేడు. పిల్లల శుభకార్యాలలో చేపలుకలిసివచ్చును. లలిత కళలయందు, సాంకేతిక విద్యకు సంబంధించిన కృషియందు మీ ప్రయత్నాలు వెరవేరుతాయి. కుటుంబంలో అనుకోని బంధువులు దిగుతారు. బయట నిలబడిపోయిన పెద్ద పెద్దకాలు చేతికందును ఇన్స్యూరెన్సుకు సంబంధించిన పనులు పూర్తి అవుతాయి. దావ ధర్మాలు చేస్తారు. వారాంతమందు శుభవార్తలందుతాయి. కోర్టు వివాదాలు అనుకూలంగా పరిష్కారమవుతాయి. వృత్తి వ్యాపారాలు లాభించును.

మిథునం

(మృగశిర 3, 4, ఆరుద్ర పునర్వసు 1, 2, 3)

అతిగా ఎవరిని నమ్మకండి. మంచి మాటలతో మోసం చేయడానికి ఒకరిద్దరు తయారుగా ఉంటారు వారు అరిచేతిలో స్వర్గం చూపిస్తారు. అందును గురించి ప్లాన్లు సిద్ధంగా తయారుచేసి ఉంచుకుంటారు. ఇతరులకు మాటఇచ్చే ముందు, కుటుంబంలో ముఖ్యమైన వారితో సంప్రదించండి. కావలసిన డబ్బు చేతికందుతుంది. ఖర్చు ఎక్కువ విషయంలో జాగ్రత్తపడడం మంచిది స్పెక్యులేషన్‌లో అదృష్టి పెరుగుతుంది. సంతాన సుఖములు జరుగుతాయి. వారి పైవిద్యనుగురించి దూర ప్రయాణాలు చేస్తారు విందులు వినోదాలలో పాల్గొంటారు అధికారుల ఆదరాభిమానాలు పొందుతారు. దైవ చింతన కార్యాలలో పాల్గొంటారు. నూతన పరిచయాలు చేస్తారు. వృత్తి వ్యాపారాల అభివృద్ధికి ప్రోత్సహించే వారుంటారు. 8, 9 లలో ముఖ్యమైన పనులు పూర్తిచేస్తారు.

కర్కాటకం

(పునర్వసు 1, పుష్యమి, ఆశ్లేష)

మీ మేలు కోరి సహాయం చేసేవారుంటారు. కొందరు అసూయాపరులు మీ మీద కొండెలు చెప్పి, అధికారుల మనసు పాడు చేయడానికి ప్రయత్నిస్తారు. ఎవరు ఏమి చేసినా మీకు దైవబలం ఉండడం వల్ల పనులు అంచనా ప్రకారం సాగిపోతాయి. భాగస్తులతో చర్చలు జరుపుతారు. గౌరవ మర్యాదలు పెరుగుతాయి, స్థిరాస్తికి సంబంధించిన అగ్రిమెంట్లు వ్రాతకోతలు పూర్తిఅవుతాయి. విద్యా ప్రయత్నాలు ఒప్పు వారి సహాయం ఉంటుంది. దయా దక్షిణ్యాలకు, పుణ్యకార్యాలకు డబ్బుఖర్చు అవుతుంది మొదటిమూడు రోజులలో చిత్రమైన కార్యాలు పూర్తి అవుతాయి స్పెక్యులేషన్ లాభిస్తుంది. వాహనములు, యంత్రముల వల్ల లాభపడతారు. వైద్య వృత్తిలో సంబంధమున్న వారికి అభివృద్ధి కనిపిస్తుంది. ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకుంటారు.

సింహం

(మఘ పుబ్బ, ఉత్తర,)

అదాయం పెరుగుతుంది అందును గురి చిదనే కృషి అనుకూలిస్తుంది. కుటుంబ ఖర్చులు విశేషంగా పెరుగుతాయి మీయందు అదరాభిమానాలు చూపించేస్నేహితులుంటారు. పది మందిలో మీ గౌరవం పెరగడానికి కాలం కాగుంది సంతానవల్ల సంతోషం కల్గుతుంది బంధువులతో లోగడ కల్గిన స్వల్ప అభిప్రాయ భేదాలు వర్దుకుని. ఎక్కువగా తనపుపర్వడుతుంది. ఒకరి కొకరు మాటసహాయంతో ఉపకారాలు పొందుతారు వివాదాలు రాజీగా పరిష్కారమవుతాయి ప్రాత్యవర్గం అభివృద్ధిగా ఉంటారు. శుభకార్యాలు చేసేసంతృప్తిగా నెరవేరుతాయి మీ పై అధికారుల దృష్టితీరు మీమీద పడతాయి వృత్తి వ్యాపారాలు అంచనాప్రకారం సాగిపోతాయి. 8 9 లలో సంతోషవార్తలు అందుతాయి ఉష్ణాధిక్యం చేయవచ్చు.

కన్య

(ఉత్తర 2 3 4 హస్త, చిత్త 1, 2)

మీకు కానలసిన అంగబలం, మనుష్యబలం ఉంటుంది. గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. అందరిమాటలు తొందరగా నమ్ముతారు. మాటఇచ్చి దానిని నిలబెట్టుకొనుటకు. మీ సుఖాన్ని కొంతవరకు త్యాగం చేస్తారు. భార్యాపక్ష బంధువులవల్ల నిందలు. సహాయాలు కలిగే సూచనలున్నవి. సిద్ధాంతాత్మక కార్యకలాపాలలో శ్రద్ధ వహిస్తారు. అదాయం బాగుంటుంది. మోసంచేసి మీ దగ్గిర డబ్బులాగడానికి కొందరు ప్రయత్నిస్తారు ఆస్తి పాస్తులకు సంబంధించిన లావాదేవీలలో జాగ్రత్త అవసరం. పెట్టుబడులు పెంచే సమయం కాదు పిల్లలవల్ల కొంత అశాంతి కన్పిస్తుంది అధికారులను తృప్తి పరచడానికి దండుగఖర్చులు చేస్తారు. వృత్తివ్యాపారాలలో విధానంగా ఉండవలసిన సమయం. ఉద్యోగంలో పెద్ద పనులు సాధించ కల్గుతారు, 10 11 లలో ప్రయాణసూచనలున్నవి.

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉత్సాహంతోను ధైర్యంతోను, సమయ సందర్భాలు ఆలోచించి జాగ్రత్తగాఉంటారు కొన్నిఅనవరమైన ఇబ్బందులు మధ్యమధ్య వస్తూఉంటాయి. మనసులో ఉండే ఆలోచనలు, జరిగే విషయాలకు, సంబంధముండదు శుభకార్యాలలో చేపలకు ఆటంకాలు కలుగచేసే వ్యక్తులు ఒక రిద్దరు ఉంటారు. నిష్ఠూర్యాలతో పనులు అవుతూ ఉంటాయి. పిల్లలఆరోగ్యాలు తృప్తిగా ఉండవు. భారి ఎత్తున అదాయం పెంచే కృషి చేస్తారు. ఖర్చులు మీకు తెలియకుండా వచ్చి పడతాయి కుటుంబంలో మన స్పర్థలు. అవారోగ్యాలు కనిపించును. మాట గౌరవం కోసం మీరు కొంతశ్రమపడతారు. చిత్రకళలందు ఆసక్తి పెరుగుతుంది. వృద్ధులతో అభిప్రాయ భేదాలు కన్పించును. రాజకీయాలలో తీరిక ఉండదు. అనుకోని డబ్బు చేతికందుతుంది. వృత్తివ్యాపారాలు యధాతథంగా సాగిపోతాయి. ఉద్యోగంలో మార్పు ప్రయత్నాలు చేస్తారు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీ విశాల హృదయాన్ని. మంచితనాన్ని అందరూఅపార్థంచేసుకుంటారు. మీ సహాయాన్ని పొందుతూ మీ వెనుక గోతులు త్రవ్వుతారు. ఎదుటి వారి మాట కాదనలేక, దుబారా ఖర్చులు ఎక్కువగాచేస్తారు. కుటుంబంలో భార్యా పిల్లలవల్ల మాటవస్తుంది ఇతర కారణాలవల్ల ప్రయాణాలు చేయలేకపోతారు ముఖ్యంగా బంధుమిత్రులవల్ల వాదోపవాదాలు కల్గుట. మీకుగ్రంథారోపణములో పలకక్కలును. పనులయందు అశ్రద్ధకన్పించును. అప్పుడప్పుడు. విసుగురలకోపం పై భాగ్యం కల్గుతూఉంటుంది. కాలాలని బంధువులతో విరోధం తెచ్చుకుంటారు. వ్యవసాయపు పనులకు పెట్టుబడులు పెంచుతారు. అగ్రిమెంటుపనులుజరగవు. 6 నుంచి 9 లోపల ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. వివాద జయం కల్గుతుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

శ్రమ అధికంగా ఉంటుంది. అదాయం పెంచడానికి స్పెక్యులేషన్ వంటి దురాశలకు పోతారు. అందుకు తగినట్లు అటువంటిమనుష్యులు దగ్గిరకు చేరుతారు. కొన్ని సందర్భములలో కుటుంబంలో వారే మీకు వ్యతిరేకులౌతారు. శుభకార్యాలలో చపలను గూర్చిన ప్రయత్నాలు అనుకూలించును వృథా ఖర్చులవుతాయి. కొందరికి సంతాన ప్రాప్తి కలిగే సూచనలున్నవి. పరిశ్రమలు లాభించును. సహాయం చేసే స్నేహితులు లభిస్తారు. విద్యార్థుల సమస్యలు అనుకూలంగా పరిష్కారమవుతాయి. బంధువులను నమ్మి అనవసరపు బాధ్యతలు పెంచుకుంటారు. అధికారులను కలుసుకుంటారు. వారి వల్ల మాట వస్తుందనే భీతి కల్గుతుంది. ప్రయాణాలు చేయకండి. వృత్తివ్యాపారాలలో టాక్సులకుసంబంధించిన అశాంతి కన్పించును. వారమధ్యలో సంతోషవార్తలందుతాయి.

మకరం

(ఉత్తరాషాఢ 2 3, 4. శ్రవణ, ధనిష్ఠ 1, 2,)

పరిస్థితులు మెరుగుగా కనిపించినా ఆరోగ్య కారణాలవల్ల, శ్రమవల్ల, ప్రతిపని భారంగా తోస్తుంది. చేసినపనే తిరిగి చేయవలసి ఉంటుంది. వ్యయ ప్రయాసలతోర్చి పనులు చక్కచేసుకుం టారు బంధువృదికల్గుతుంది. భూములు గృహములకున్న బంధించిన పెట్టుబడులు పెంచుతారు. వ్రాత కోతలు పూర్తి అవుతాయి నూతన కాంట్రాక్టులు సంపాదిస్తారు. ప్రయాణమూలకంగా కార్యసిద్ధిపొందుతారు పుణ్యకార్యములయందు శ్రద్ధ పెరుగుతుంది. గౌరవ మర్యాదలు పెరుగుతాయి. విద్యా సంబంధమైన కృషి అనుకూలిస్తుంది. కుటుంబ పెద్దల ఆరోగ్యం తృప్తిగా ఉండకపోవచ్చు. కోర్టుకేసుల వ్యవహారాలు మీ అంచనాప్రకారం పూర్తి అవుతాయి. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. వ్యవహారాలు తృప్తిగా సాగుతాయి. వృత్తివ్యాపారాలు యధాతథంగా సాగిపోతాయి. ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది.

కుంభం

(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3.)

ఆర్థిక విషయాలలో అందరినీ తొందరగా నమ్మడంవల్ల కొన్ని ఇబ్బందులు పట్టాలు కిలుగు అవకాశాలున్నవి. మోసపోకుండా జాగ్రత్తపడండి. మీకు దైవబలం ఉన్నందువల్ల ఎప్పటికప్పుడు వచ్చే ఇబ్బందులనుండి బయటపడ కల్గుతారు. కొద్ది అసూయాపరులు ఉన్నా వారివల్ల అవకాశాలు రావు. వ్యవసాయపుపనులు చురుకుగాసాగుతాయి. అధికారులను కలుసుకుంటారు. ప్రభుత్వ కార్యాలకు సంబంధించిన పనులు చక్కపడతాయి. నూతన గృహనిర్మాణ యత్నాలు చేస్తారు. కాంట్రాక్టు పనులకు నౌకర్లను పెంచుతారు. పిల్లల శుభకార్యాలు కావాలని వాయిదా వేసుకుంటారు. విద్యా ప్రయత్నాలు వెరవేరుతాయి. వారాంతమందు శుభవార్త లందుతాయి. వృత్తి వ్యాపారాలు లాభించును. ఉద్యోగంలో నూతన ప్రయత్నాలు చేస్తారు.

మీనం

(పూర్వాభాద్ర 1. ఉత్తరాభాద్ర, రేవతి

కరకరాల బాధ్యతలు పెరుగుతాయి. నూతన వ్యక్తులతో వ్యవహరించవలసి ఉంటుంది. కొన్ని విషయాలలో చిన్నచిన్న చేదులు వస్తాయనే అనుమానాలు పడతారుకాని. వాటి వల్ల మీకు ఏవిధమైన ఇబ్బందులు వచ్చాలు, ఉండవు. కావలసిన డబ్బు అనుకొన్నప్రకారం చేతికందక కొద్దిగా పద్దుబాట్లకు ఇబ్బందులు పడవలసి ఉంటుంది. ఒక మిత్రుని సహాయంతో పద్దుబాటు చేసేసుకుంటారు. పిల్లలను గురించిన ప్రయత్నాలు చేస్తారు. వైజ్ఞానిక రంగంలో నూతన విషయాలు తెలుసుకోగలుగుతారు. దైవచింతన పెరుగుతుంది. సత్కార్యాలలో పాల్గొంటారు. పాడిపంటలుఅభివృద్ధిగా ఉండును. వివాద పరిష్కారమవుతుంది. స్వల్ప నిమార్యాలువచ్చే అవకాశాలున్నవి. వృత్తి వ్యాపారాలు యధాతథంగా సాగిపోవును. 6, 7 లలో సంతోషవార్తలు వింటారు.

గడుల గందరగోళం

(8 వ పేజీ తరువాయి)

లోయేగది యజమానిపై ద్వేషంతో చెప్పారనుకుందామా అంటే, అంతమంది ఎలాఅంటారు అనేఅనుమానం వచ్చింది అసలు విషయం తెల్సుకోవాలని. దబాయింపు స్వరంతో అతగాణ్ణి అడిగితే 'గిల్టీ'గా ఫీలై, యిచ్చిన అడ్వాన్సు వాపసు చేసాడు నేరస్తుడు మాదిరిగా దయ్యాల సంగతి దేవుడెరుగు. మొత్తానికి ఆగదిలో చిప్పి చెప్పలేని ఒక లోపముందని తేలింది. మొత్తం మీ గదిలేని బాణ్లిగా మిగిలిపోయాను.

మొన్నటి మధ్యనే ఒకగదిచూసాను. మంచిసెంటరు, చలనిగాలి, అందమైన మీద అయినా నిశ్శబ్దమైనచోటు. అన్ని విధాల బాగుంది. సాయంత్రం వరండాలోకి వస్తే రోడ్డుమీద వింత గొల్పే చక్కని సీనాలోక చిలుకల రంగులు అనుభూతికి అనరాలయిస్థావరం. ఆగది తీసేసుకుందామనుకుంటూండగనే అనుకోకుండా ఒక మిత్రుడు పోటీ తగిలాడు. ఆతనితో రాజీ వయస్కాలకు వస్తున్నాను అంతర్జాతీయ ఎత్తున రహస్యంగా. లేనిచో ఇంటి యజమాని అద్దె పెంచగలడు ఫలితం పరమేశ్వరునికి తెలియాలి.

ఇంతబాధ ఎందుకు గవర్నమెంటు క్వార్టర్సు సంపాదించు కొందామా! అంటే కనీసం సీనియారిటీ లిస్టులో వేలకు వేలు వుంటారని తెలిసింది. అందువల్ల ఆ ప్రయత్నమే లేదు. ఇలా వారాలు గందరగోళంగడిచిపోయింది ఒక్కసారి విహారాలోకనం చేసుకుంటే తక్కువ మూడు వేలలు, ఎక్కువ ఆరు వేలలుమించి ఏ గదిలోవుండే యోగ్యత పట్టలేదని తేలింది ఎక్కడో ఒకచోట ఉంటే లోకల్ గానైనా వాపసులు కుదిరి పెరిగేదేమో! అని ఇప్పుడు అనుకుంటున్నాను.

మన విద్యా విధానంలో మార్పులు

(8 వ పేజీ తరువాయి)

కులను ప్రోత్సాహకులను బర్తరఫ్ చేసివుందును. సత్యరమే అంతం కావలసిన దుష్ట విధానమది." రాజేంద్ర ప్రసాదీ, జవహార్ లాల్ నెహ్రూల్ మొదలైన జాతీయ నాయకులందరూ ఈ విద్యావిధానాన్ని ఒకదుష్ట విధానమని అనేక విధాలుగా నిరసించారు.

ఆంగ్ల విద్యా విధానంలో మార్పు లేవాలనే ఆశాంక్షస్వాతంత్ర్యఅవతరణ

(మిగతా 8వ కాలంలో)

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరకాలంలో అమెరికాలో జననాలసంఖ్య అధికమైనది. తత్ఫలితంగా ఉత్పన్నమైన సమస్యలలో ఈ వివరణకి విద్యాసౌకర్యాలు కల్పించడమనేది ప్రధానమైనది. 1963-64 సంవత్సరంలో 5 కోట్ల 15 లక్షల మంది బాలబాలికలు అమెరికాలోని స్కూళ్ళలో చేరినట్టు అధికారప్రకటన వెల్లడిస్తున్నది. ఉత్సాహపూరితులై కొందరు విద్యార్థినులను ఈ చిత్రంలో చూడవచ్చు.

ద్రావిడ భాషపట్ల రష్యన్ ఆసక్తి

సోవియట్ శాస్త్రజ్ఞులు తమిళ, మలయాళ, తెలుగు, కన్నడ భాషలపై చేస్తున్న పరిశోధనలను గురించి ప్రాచీన ఆధునిక ద్రావిడసాహిత్యంపై దేస్తున్న అధ్యయనాన్ని గురించి తమిళవాడు, కేరళ, ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల ప్రజలకు తెలుసు. క్రిందటి సంవత్సరం శరదృతువులో నేను భారతదేశాన్ని సందర్శించినప్పుడు ద్రావిడ భాషా శాస్త్రంలో సోవియట్ మాతన పరిశోధనలను గురించి నన్ను చాలామంది అడిగారు. సోవియట్ యూనియన్‌లో ద్రావిడ భాషా శాస్త్రంపై ఇటీవల రచింపబడిన అత్యంత ముఖ్యమైన గ్రంథాలను గురించి యీ వ్యాసంలో ప్రస్తావిస్తాను.

వాటిలో ఒకటి "వ్యావహారిక తమిళము, దాని మాండలికాలు" అనే పుస్తకం. దానిని యం. ఆండ్రోనోవ్ అనే ప్రముఖ సోవియట్ ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుడు వ్రాశాడు. అది అత్యంత అపరిచాయకము. తమిళభాషలో ఇదివరకు తక్కువ కృషి జరిగిన భాగాలను గురించి వ్రాయబడింది. మొత్తం తమిళవాడు అంతటా ప్రస్తుతం మాట్లాడుతున్న భాషా వ్యవహారాన్ని గురించి అధునిక తమిళ భాషా వర్ణనలో చాలా కాలం నుంచి వుదున్న లోటును యీ గ్రంథం తీరుస్తుంది. ఎందుచేతనంటే ఇంతవరకు ప్రకటింపబడిన వ్యాకరణ గ్రంథాలన్నీ, ప్రస్తుతం ఎవరూ మాట్లాడని గ్రాంథిక భాషను మాత్రమే వర్ణిస్తున్నాయి. పైన పేర్కొనబడిన గ్రంథం అధునిక వ్యావహారిక తమిళ భాషను గురించి అధ్యయనం చేసే వారికి కూడా ఉపయోగిస్తుంది.

సిద్ధాంత దృష్ట్యాచూస్తే అది తమిళ భాష యొక్క మూలధారాలను గురించి వివరించడానికి ప్రయత్నించిన ప్రథమ గ్రంథం. అధునిక వ్యావహారిక వ్యత్యాసాన్ని మాండలికాలను అది స్పష్టం చేస్తుంది. కొంతమంది విదేశీ పరిశోధకులు భావిస్తున్నట్టు వ్యావహారిక తమిళ భాష "అసభ్యమైనది" గాని "బూతు" గాని ఎంతమాత్రం కాదని మొట్టమొదటి సారిగా యీ గ్రంథం నొక్కి చెబుతుంది. ఈ గ్రంథంలో అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఆ జాతీయ వ్యావహారిక భాష యొక్క ప్రధాన మాండలికాలను గురించి, తిరుచిరవల్లి, తంజావూర్ జిల్లాలలో మాట్లాడబడే భాషను గురించి వివరించడం. ఆ గ్రంథకర్త తమిళవాడులో ఉత్తరప్రాంతాలైన, మద్రాసునగరం, చంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు దక్షిణ ఆర్కాటు జిల్లాలలోను, తూర్పు ప్రాంతాలైన తంజావూర్, తిరుచిరవల్లి జిల్లాలలోను, దక్షిణ ప్రాంతాలైన మధుర, తిరువల్వేలి, రామనాథపురం జిల్లాలలోను, పశ్చిమ ప్రాంతాలైన నీలగిరి, కోయంబత్తూరు, సేలం జిల్లాలలోను, సింహళంలోను వుండే మాండలికాలను వేరువేరుగా విడదీసి చూపాడు. తమిళవాడులోని సాంఘిక మాండలికాలను గురించి కూడా ఆ గ్రంథం వివరిస్తుంది. ఆ గ్రంథానికి ఒక అనుబంధం కూడా చేర్చబడింది. దానిలో, తమిళంలో అత్యంత సామాన్యంగా వాడబడే పదాలజాబితా ఇవ్వబడింది. ఆ జాబితాలో అధునిక తమిళ నవలలోను, కథలలోను ఉపయోగింపబడుతున్న మాటలు కూడా వున్నాయి. ఇంతవరకు ప్రచురింపబడిన నిఘంటువులలోను, మద్రాసు విశ్వవిద్యాలయం వారు ప్రచురించిన 7 వంపుటాలఇంగ్లీషు నిఘంటువులలోను లేని పదాలు కూడా ఆ అనుబంధంలో వున్నాయి.

ఎం. ఆండ్రోనోవ్ రచించిన మరో గ్రంథం కూడా కొద్దిరోజుల క్రితమే ప్రచురింపబడింది. ఆ గ్రంథం పేరు "ద్రావిడ భాషలు" దాని వ్రాతప్రతిని చూసే అదృష్టం నాకు కలిగింది. సోవియట్ యూనియన్‌లోని భాషలపైన, విదేశీభాషలపైన జరిగిన పరిశోధనలలో ఇటీవల సాధింపబడిన విజయాలను దృష్టిలో పెట్టుకుని ఆ గ్రంథం రచించబడింది. ఆ గ్రంథంలో ఉపయోగించబడిన సమాచారం. అడుగోసం పరిశీలనలో తెలుగు. కన్నడ భాషలలోనికి వచ్చిన భాషల విషయంలో అంతకు ముందు ప్రచురింపబడిన వ్యాకరణ పుస్తకాలతో దాన్ని చక్కగా పోల్చవచ్చు. ఉదాహరణకు. 1918లో ఆర్. కాల్డ్వెల్ 12 భాషలను, 1946లో జి. బ్లాక్ 16 భాషలను పోల్చిచూపించారు. ఈ గ్రంథంలో యీ వాడు అధ్యయనం చేయబడుతున్న 20 అధునిక ద్రావిడ భాషలకు సంబంధించిన సమాచారం ఉపయోగించబడింది. వాటిలో లిపిలేని భాషలమీద. ఇంతవరకు వివరచ సాహిత్యంలో ప్రస్తావించబడని భాషల మీద యీ రచయిత కేంద్రీకరించాడు. భారతదేశంలోను, ఇతర దేశాలలోను యీ భాషలపై జరుగుతున్న అధ్యయనం యొక్క చరిత్ర సంక్షిప్తంగా ఈ గ్రంథంలో యివ్వబడింది. ముగింపు అధ్యాయంలో ద్రవిడ భాషలకు గల విదేశీ పరివయాలను గురించిన మాతన భావాలు తెలుపబడ్డాయి. ఉదాహరణకు ఇటీవల ప్రకటింపబడిన సిద్ధాంతం అంటే, మాదేశంలోని టర్కీ, యూరల్ ఆల్టాయ్ భాషలతో ద్రవిడ భాషలకు సంబంధాలున్నాయన్న సిద్ధాంతం వివరించబడింది. ఈ సమస్యలో అనకిగల విదేశీ పాఠకులకు అందుబాటులో వుండేటందుకుగాను, "అఖిలభారత భాషలు" అనే శీర్షికతో ప్రచురింపబడే ఇతర గ్రంథాలయ గ్రంథాలలాగనే దీనిని కూడా ఇంగ్లీషులోకి అనువదించి ప్రచురించాలని ప్రకాశకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పై రెండు గ్రంథాలను రచించిన ఎం. ఆండ్రోనోవ్ తమిళవాడులో ఒక సంవత్సర కాలం వుండి, తమిళ భాషలోను, ఇతర ద్రావిడ భాషలలోను తనకున్న పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నాడు. ఆయన మద్రాసీ విశ్వవిద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేటుగా వున్నాడు. మద్రాస్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోను, పరిసర ప్రాంతాలలోను సంచారం చేసి అగ్రహారాలకు కావలసిన వివరాలాన్ని సేకరించాడు

సోవియట్ యూనియన్‌లో ద్రావిడ భాషా శాస్త్ర పరిశోధకులకు, తమిళ భాషతో పరిచయం వున్న పాఠకులకు ఆ భాషను ప్రేమించే వారికి, 1964వ సంవత్సరం ప్రత్యేకించి సమృద్ధికరంగా వుంటుంది. 1918 చివరి భాగంలో అనువదింపబడిన తిరువాళ్వార్ "కురల్" రష్యన్ భాషలోకి అనువదింపబడిన తమిళ సాహిత్యానికి ఎంతో సహాయపడుతుంది. ప్రాచీన తమిళ సాహిత్యానికి ఆ పుస్తకము లోకాయమానము, గర్వకారణము అయినదని అందరికీ తెలుసు. పద్యరూపంలోనున్న మూలానికి గద్యానువాదం అయినప్పటికీ ఆ మహాకవి రచనలో నున్న భావార్థం పూర్తిగా గొని రాబడింది యువక సోవియట్ ద్రావిడ భాషా శాస్త్ర పరిశోధకుడు వైగ్లోవ్ ఆంగ్రహారాలకు సంబంధించిన పనిని చేసిన అనువాదాన్ని కూడా ప్రచురించడానికి మాస్కోలోని సాహిత్య ప్రచురణాలయం ఏర్పాట్లు చేస్తోంది. దాదాపు పై గ్రంథాలతోపాటే, అనేక ప్రాచీన తమిళ ఇతిహాసాలు, "మంత్రించబడిన పక్కలకథ" "పేద బ్రాహ్మణుని కథ" మొదలైన ప్రఖ్యాత తమిళ పుస్తకాలు కూడా రష్యన్ భాషలోకి అనువదింపబడ్డాయి.

తమిళం నుంచి రష్యన్ భాషలోకి అనువదింపబడిన రచనలలో అధునిక తమిళ పద్య రచనకు మూలపురుషుడు 1917 రష్యన్ బోల్షెవిక్ విప్లవాన్ని గురించి "నూతన రష్యా" అనే గేయాన్ని రచించిన తొలి భారతీయ కవులలో ఒకడు అయిన సుబ్రహ్మణ్య భారతి గీతాలు కూడా వున్నాయి ఆయన గీతాలకు చేసిన అనువాదం లెనిన్‌గ్రాడ్‌లో ప్రచురింపబడింది 8 వేల ప్రతులు అమ్ముడు పోయాయి. మాన వతావాది. స్వాతంత్ర్య ప్రియుడు అయిన ఆ భారతీయదేశభక్తుని గీతాలు వెంటనే సోవియట్ పాఠకుల ప్రశంసల పందుకున్నాయి.

ఘనమైన ద్రావిడ సంస్కృతిని గురించి మాదేశంలో జరిగే సంపూర్ణ శాస్త్రీయ పరిశీలన దాని ప్రచారము, భారత సోవియట్ దేశాల ప్రజల మధ్య హృదయపూర్వకమైన మైత్రి, పరస్పర సహకారము ఇంకా ఎక్కువ పెంపొందడానికి, సంఘటితమవడానికి తోడ్పడుతుంది.

చైనాలో ప్రజలనరకయాతనలు

(8వ పేజీ తరువాయి)

లైతు కమ్యూన్‌లో గ్లాసులు, పళ్లాలు కడిగే శిక్ష విధించారు. ఆ తరువాత ఆమె ఏమైందో తెలియలేదు. ఆమెతో నాకు మంచి పరిచయం వుంది. చైనా రచయిత సుంగు చింగు-లింగుకు శాంతి బహుమానాన్ని అందచేయడానికి కన్నేసేనూ, ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ చైనాకు వెళ్ళినప్పుడు మమ్ములను ఆహ్వానించడానికి ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఏర్పాటు చేసిన కమిటీకి ఆమె నాయకత్వం వహించింది. సంగులింగును ఎందుకు శిక్షించారు? పౌరిక సంవత్సరాల క్రితం చియాంగు-కై-షేక్ ముఠాకు చెందిన ఒకనితో ఆమెకు ప్రేమ వ్యవహారం వుందని అన్నారు. అది నిజమే. కాని ఆ తరువాత విప్లవ పోరాటంలో ఆ రచయిత్రి ఒక శుభాన తుపాకిని, మరో శుభాన చంటిబిడ్డను వేసుకుని కాళ్ళకు చెప్పులైనా లేకుండా హోనాన్ నుంచి యాంకింగు వరకూ చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రజా సైనికుల దళంతో వడి వడిచి వెళ్లిన సంగతిని వారు ప్రస్తావించడం లేదు.

తరువాత, ఉత్తమ చైనా కవిమైన అయ్‌చింగు ఏమైనట్టు? అతనికి ఫ్రెంచి భాష తెలుసును కనుకమితవాద భావాలున్నాయని అతనిపై నేరారోపణ చేయబడింది. ఆ కారణం చేత అతన్ని గోబీ ఎడారిలోకి పంపించారు. అతడు మారు పేరుతో గేయాలు రచించడానికాడు మరోలా చెప్పాలంటే చైతికంగా అతనిని అణచి వేశారు.

ఈ సంఘటనలు మా హృదయాలను గాయ పరుస్తున్నాయి. మేము యీ విచ్ఛిన్నకారులను బట్టబయలు చేయడానికి అదే కారణం. చైనా వారి విప్లవకారానికి, కౌటిల్యానికి మేధావులు ప్రజలు గురి కాకుండా జాపాడడానికి మేమిలా చేయవలసి వస్తోంది. కపట వర్తనలో విరికంటె శత్రువులే మేలని విస్తోంది.

"మేము సోవియట్ యూనియన్ పక్షాన్నే వున్నాము. అదేశం సాధిస్తున్న విజయాలు అభివృద్ధి. వారికి గల శక్తి, స్వాతంత్ర్య ప్రేమ, కాఠిన్యత ఇవన్నీ కూడ అన్ని దేశాల ప్రజా ఉద్యమాలకు అనంతమైన శక్తినిస్తాయి" అన్నాను.

మా లాటిన్ అమెరికా ఖండానికి చైనాకు మధ్య పెద్ద సముద్రం వుంది. ప్రయాణ బాధలూ అభివృద్ధి అవుదున్న వేగాన్ని చూసి పెంపొందుతూన్న సమిష్టి కాపాలను చూసి యీ దూరం తగ్గిపోతుందని మేము తరచుఅనుకుంటూ వుండేవారం.

కానీ అది మాత్రం జరగలేదు.

ప్రతిదినం నేనూ, నాతో పాటు వేలకొలదీ చలిపాటులు ఒకే విషయాన్ని గురించి శీనేక లేఖలను, కరపత్రాలను, రకరకాల రిపోర్టులను పోస్టు ద్వారా అందుకుంటున్నాం. వందలాది వస్తువులు యీ కూర్పరమైన, అబద్ధాల చుట్టలైన ఉద్దేశపూర్వకమైన ప్రచురణలను ప్రచరిస్తున్నాయి. చైనా వాయుకులు పొరపాటు పడడం లేదని చెప్పేటందుకే అవన్నీ ప్రచురింపబడుతున్నాయి.

రాత్రింబగళ్లు విధిరామం లేకుండా వచ్చిపడే యీ ప్రచురణలకు వ్యక్తి రేకంగానే నేను మాట్లాడాను ఇదే చిలీలోని చైనా ప్రజా రిపబ్లిక్ పత్రక ప్రతినిధికి అంత ఆగ్రహం కలిగించింది.

ప్రాణ రక్షణకై రక్తదానం

రక్తదానం చెయ్యండి అనే నినాదాలు వాపన పోస్టర్లు ఎక్కడ బడితే అక్కడ మీకు కనిపించేఉంటాయి. రక్తం దానం చెయ్యవలసినదని బోడుమా పెద్దలు సేసిన విజ్ఞప్తులు మీరు వినే వుంటారు రక్తం దానం చెయ్యడమంటే ఏమిటి? ఎవరి కోసరం ఎందుకు ఎవరు ఈ దానం చెయ్యాలి? అన్న విషయాలు తెలుసుకోవలసినవే.

రక్తం శరీరం అంతటా నిరంతరంగా ప్రవహిస్తూ ఉంటుంది. రక్తంలో రంగు లేని శుద్ధమైన ద్రవపదార్థాన్ని ప్లాస్మా అంటారు. రక్తంలో ఉండే కణాలలో ఎక్కువ భాగం ఎఱ్ఱని జీవకణాలు తక్కువ సంఖ్యలో ఉండేవి తెల్లకణాలు ఎఱ్ఱ కణాల మూలంగానే రక్తానికి అరుణవర్ణం వచ్చింది. మనం తినే ఆహారం జీర్ణమై రక్తంలో కలిసేరక్తం అభివృద్ధి కావడానికి దోహదం కల్పిస్తుంది. ప్లాస్మాలో మంచి కృత్తులు కొవ్వు, ఖనిజ లవణాలు. కార్బోహ